631) వసంతవరాళి

ప|| పట్టిస్వతంత్ర మిందు లేదు వావాద మిందు లేదు | గుట్టు దెలియక లోలో గునిపేరు వీరివో ||

చ|| నేరిచి బ్రదుకువారు నేరక వీగేటి వారు | యేరీతి జూచినాను యెవ్వరు లేరు |
తీరుగా దమలో నుండేదేవుడు పెరరేచగా | మేరతోనే జీవులెల్లా మెరసేరు వీరివో ||

చ|| కొందరు గొప్పజీవులు కొందరు చిన్నజీవులు | యెందు జూచినా భూమి నెవ్వరు లేరు |
బొందులే వేరు వేరుగా బుట్టించె దెపుడే | అందాలు సేయగ లోకు లమరేరు వీరివో ||

చ|| అసుర కాణాచివారు అమర కాణాచివారు | యెసగ విచారించుకో నెవ్వరు లేరు |
వెస శ్రీవేంకటేశుడు వినోదించినయట్టు | వసుధమీదట గానవచ్చేరు వీరివో ||